కొరడా ఝుళిపించిన టాస్క్ ఫోర్స్

మంథని ఐ జేసీబీతో అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తున్న అధికారులు

- పలు అక్రమ నిర్మాణాలు పాక్షికంగా కూల్చివేత, సీజ్
- హైకోర్టులో పిల్ దాఖలు

మంథని, మార్చి 12: పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం మంగళవారం కొరడా ఝుళిపించింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పలు భవనాలను పోలీస్ బందోబస్తు మధ్య పాక్షికంగా ధ్వంసం చేశారు. మరికొన్ని భవనాలను సీజ్ చేశారు. మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన పలు కట్టడాలపై హైకోర్టులో పిల్ దాఖలు చేయడంతో టాస్క్ ఫోర్స్ టీం రంగంలోకి దిగింది. సెట్ బ్యాక్ కోసం అక్రమ కట్టడాలను పాక్షికంగా నిలిపి వేసింది. మున్సిపల్ నుంచి భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన పట్టణంలోని రెడ్డి సంక్షేమ సేవా సంఘం భవనాన్ని టాస్క్ఫోర్స్ టీం పరిశీలించి సీజ్ చేసింది. అలాగే పలు చోట్ల సెట్ బ్యాక్ లేకుండా చేపట్టిన నిర్మాణాలను పాక్షికంగా కూల్చి వేశారు. సెట్ బ్యాక్ వరకు తొలగిస్తున్న క్రమంలో పలువురు అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని అడ్డుకొని పక్కకు తీసుకెళ్లారు. కాగా అక్రమ నిర్మాణాలను టాస్క్ ఫోర్స్ టీం కూల్చి వేసిన తీరు స్థానికంగా సంచలనం రేపడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ గిరి మాట్లాడారు.మంథని మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైకోర్టులో పిల్ దాఖలు చేశారన్నారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను జిల్లా టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తొలగించామన్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ లో డీటీ గిరి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, ఎస్ఐ వెంకటకృష్ణ, టీపీవో యశ్వంత్, ఫైర్ స్టేషన్ ఇంఛార్జి సదానందం, ఆర్అండ్బీ అధికారులతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఎన్టీపీసీలో..

జ్యోతినగర్, మార్చి 12: ఎన్టీపీసీ పట్టణంలోని మేడిపల్లి సెంటర్ చౌరస్తా నుంచి ముబారక్ వరకు గ్రీన్ బెల్ట్గా గుర్తించిన స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలుగా పేర్కొంటూ మంగళవారం రామగుండం నగరపాలక సంస్థ అసిస్టెంట్ సీ ప్లానర్ వీబీ శ్రీవాసరావు ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది తొలగింపునకు చర్యలు చేపట్టారు. ఈ మార్గంలో ఖాళీగా ఉన్న రెండు నిర్మాణాలను అధికారులు తొలగించారు. ఈ అక్రమ నిర్మాణల తొలగింపు పనులను నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ పరిశీలించారు.

31లోగా ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలి

రెన్యువల్ సర్టిఫికెట్ ఇస్తున్న అధికారులు

కోల్సిటీ, మార్చి 12: 2024-25కు సంబంధించి డీఅండ్వో ట్రేడ్ లైసెన్స్ ఫీజులను ఈనెల 31లోగా అపరాధ రుసుం లేకుండా చెల్లించవచ్చని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. 2023-24కు సంబంధించి డీ అండ్ వో ట్రేడ్ లైసెన్సు ఫీజు లక్ష్యం రూ.44 లక్షలు కాగా ఇందులో 89 శాతం వసూలైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి వంద శాతం లక్ష్యం సాధిస్తామని తెలిపారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని అన్ని వ్యాపార సంస్థలు ఈ ఫీజు వెంటనే చెల్లించి సహకరించాలని, ఇంకా చెల్లించని వ్యాపార సంస్థల నిర్వాహకులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కాగా 2024-25కు రూ.99,596 ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించి నగర పాలక సంస్థకు సహకరించిన విశాల్ మెగా మార్ట్ నిర్వాహకులను కమిషనర్ అభినందించారు. హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ఆధ్వర్యంలో సిబ్బంది విశాల్ మెగామార్ట్ నిర్వాహకులకు ట్రేడ్ లైసెన్సు రెన్యువల్ ధ్రువీకరణ పత్రం అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, KOLAGANTI RAVI R/o. 1-23/1, Aggimalla, Gollapalli, Jagityal, TS. I have changed my name as KOLAGANI RAVI S/o. KOLAGANI NARSAIAH.
NT-319486

★I, JADARKONDA ILAIAH (also known as) AYLAIAH S/o. KOMURAIAH R/o. 7-2, Desharajpalli, Ramadugu, Karimnagar, TS. Changed my name as JATHARAGONDA ILAIAH S/o. JATHARAGONDA KOMURAIAH (also known as) KOMARAIAH
NT-319486

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్ట్రా లైన్కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు
- పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

జూలపల్లి : శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

జూలపల్లి, మార్చి 12 : గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించి అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. మండలంలోని దాదాపు 12 గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే పర్యటించి అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మండలంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 75 లక్షలు ఈజీఎస్ నిధులు మంజూరు చేసిలందన్నారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కాగా పెద్దాపూర్ పెద్దచెరువును నింపి పంటల్ని కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి డీ-83, డీ-86 ప్రధాన కాల్వల ద్వారా పంటలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని కోరారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తీర్చాలని విన్నవించారు. ఇక్కడ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్రావు, తహసీల్దార్ బషీరొద్దీన్, ఎంపీవో కిరణ్, డీఈ శంకరయ్య, ఏఈలు రాజ్కుమార్, అశోక్, ఏపీవో సదానందం, సర్పంచ్ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు దారబోయిన నరసింహం, నాయకులు లోక జలపతిరెడ్డి, కూసుకుంట్ల రవీందర్ రెడ్డి, గొట్టెముక్కుల రవీందర్రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, వేముల రాజమౌళి, సొల్లు శ్యామ్, తొంటి బుచ్చయ్య, అడువాల తిరుపతి, ఈర్ల స్వామి, సాగంటి మహేశ్, జీపీ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పెద్దపల్లి(ఎలిగేడు), మార్చి12: ఎలిగేడు మండలంలోని శివపల్లి, నర్సాపూర్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు శంకుస్థాపన చేశారు. శివపల్లి గ్రామంలో ఎలిగేడు ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి శివపల్లి పంచాయతీ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి డీఎంఎఫ్టీ నిధులు రూ. 2 కోట్లు, గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లకు ఈజీఎస్ నిధులు రూ. 15 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. డీఎంఎఫ్టీ నిధులు రూ. 2 కోట్లతో నర్సాపూర్ నుంచి ర్యాకల్ దేవ్పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్పర్సన్ రేణుక, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్కు కృషి చేయాలి

కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, మార్చి12: విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమష్టిగా కృషి చేయాలని, ఇందుకు పాఠశాలల్లో పేరెంట్, టీచర్స్ మీటింగ్ సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో పీటీఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) కార్యక్రమం నిర్వహణపై ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ మంగళవారం సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యలో మంచి మార్పులు సాధించే దిశగా 9 నెలలుగా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామని, విద్యా శాఖలోని ఉపాధ్యాయులు చేసిన కృషి ఫలితంగా ప్రస్తుతం పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం 90 శాతానికి చేరుకుందని ప్రశంసించారు. విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాల టీఎల్ఎం, బోధనా పద్ధతులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలని సూచించారు. పిల్లలకు పాఠ్యాంశాలు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. పాఠ్యాంశాలపై పిల్లల్లో ఆసక్తిని పెంపొందించేలా, వారు సొంతంగా అన్ని విషయాలను తెలుసుకొని, నేర్చుకునేలా వారిలో ఆసక్తి పెంపొందించాన్నారు. పీటీఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో విధిగా నిర్వహించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులు స్వయంగా సమావేశాలకు ఆహ్వానించాలని, పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. రాబోయే వేసవిలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. అనంతరం తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్షిప్ కలెక్టివ్ (టీఈఎల్సీ) బృందం హైదరాబాద్ ఆధ్వర్యంలో మరింత సమర్థవంతంగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. సమావేశంలో డీఈవో డీ మాధవి, పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పీఎం షేక్, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు క్రీడా వార్షికోత్సవం

రామగిరి, మార్చి 12: సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ ఏరియా డబ్ల్యూ పీఎస్ ఆధ్వర్యంలో 2023-24కు గాను క్రీడా వార్షికోత్సవాలను స్థానిక రాణీరుద్రమదేవి స్టేడియంలోని సీఈఆర్ క్లబ్లో బుధవారం నిర్వహించనున్నట్లు అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్ రెడ్డి తెలిపారు. క్రీడాకారులు, క్రీడాభిమానులు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీఈఆర్ క్లబ్ లో జిమ్ ప్రారంభం

జిమ్ సెంటర్ను ప్రారంభిస్తున్న జీఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని, మార్చి 12: సింగరేణి ఆర్జీ-1 పరిధి జేఎల్ఎన్ స్టేడియం పక్కన సీఈఆర్ క్లబ్లో ఏర్పాటుచేసిన జిమ్ను ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం కోసం సింగరేణి యాజమాన్యం ఎంతో ఖర్చు చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగా సుమారు రూ.7లక్షల వ్యయంతో అధునాతన పరికరాలతో ఏర్పాటు చేసిన జిమ్ను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్వోటు జీఎం రామ్మోహన్, పీఎం లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ ఆరెల్లి పోచం, కార్పొరేటర్లు పెద్దెల్లి తేజస్విని,అడ్డాల స్వరూప, సివిల్ జీఎం నాగేశ్వరరావు, సారంగపాణి, ప్రభాకర్, రమేశ్, రాజయ్య తదితరులున్నారు.

రామగుండం సీపీని కలిసిన ఆర్జీ-2 జీఎం

రామగుండం సీపీని సన్మానిస్తున్న జీఎం

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 12 : రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులును ఆర్జీ-2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గోదావరిఖనిలోని కమిషనరేట్లో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం కమిషనర్గా బదిలీపై వచ్చిన ఆయనను జీఎం కలిసి పరిచయం చేసుకున్నారు. సంస్థ అభివృద్ధి కోసం, శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించాలని కోరారు. ఆయన వెంట సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ ఉన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న రాంచందర్

బాధ్యతల స్వీకరణ

జ్యోతినగర్, మార్చి 12: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా గోదావరిఖనికి ఎన్టీపీసీకి చెంది న వడ్డెపల్లి రాంచందర్ న్యూఢిల్లీలో మంగళవారం బాధ్యతలు చేపట్టారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముగ్గురిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో రాష్ట్రం నుంచి రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన రాంచందర్ నియమితులు కాగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్, ఇతర సంస్థలోని సంఘటిత, అసంఘటిత ఉద్యోగ, కార్మిక వర్గాల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని రాంచందర్ పేర్కొన్నారు. ఇక్కడ ఎన్టీపీసీ ఎన్బీసీ మెంబర్ రామ్నాథ్ గణేశ్, పూర్వ ఎస్సీ కమిషన్ సభ్యుడు కే రాములు, స్థానిక నాయకులు రావుల రాజేందర్, భాస్కర్రెడ్డి, సాగర్రాజు, తోట వేణు, గాలి పెల్లి తిరుపతి, వడ్డెపల్లి శంకర్ ఉన్నారు.

జోగెత్తిన యాదవులు

జూలపల్లి, మార్చి 12 : మండల కేంద్రంలో రావుల మల్లికార్జునస్వామి కల్యాణోత్సవంలో భాగంగా మంగళవారం యాదవులు, ఒగ్గు పూజారులు జోగెత్తారు. ఒగ్గు డోలు చప్పుళ్ల నడుమ ఇంటింటికీ వెళ్లారు. భక్తులు కానుకలు సమర్పించుకున్నారు. బుధవారం ఆలయంలో నాగవెల్లి పట్నం, అగ్నిగుండాల ప్రవేశం, ఇంటింటా బోనాలు తయారు చేసి మల్లన్నకు నైవేద్యంగా సమర్పిస్తామని నిర్వాహకులు తెలిపారు.

రైల్వే స్టేషన్ల పునరుద్ధరణకు ప్రధాని శంకుస్థాపన



పెద్దపల్లి : రైల్వే స్టేషన్లో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు, అధికారులు

పెద్దపల్లి, మార్చి12: వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా పలు రైల్వేస్టేషన్ల పునరుద్ధరణ, అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం వర్చువల్ విధానం ద్వారా చేశారు. ఇందులో భాగంగా , పెద్దపల్లి రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసిన ఒక స్టేషన్, ఉత్పత్తి స్టాల్ను వర్చువల్గా ప్రారంభించారు. రైల్వే స్టేషన్లో రైల్వే అధికారులు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ హాజరై లైవ్ను వీక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొంతం శ్రీనివాస్రెడ్డి, రైల్వే అధికారులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

జ్యోతినగర్(రామగుండం), మార్చి 12: దేశవ్యాప్తంగా ఆధునిక సౌకర్యాలతో పునరుద్ధరించిన పలు రైల్వేస్టేషన్లను ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలను రామగుండంలో ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. రామగుండం రైల్టేస్టేషన్లో చేపట్టిన వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్ షాప్ ప్రధాని వర్చువల్గా ప్రారంభించారు. జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, కార్పొరేటర్ కన్నూరి సతీశ్కుమార్ లైవ్ను వీక్షించారు. అనంతరం రైల్వే అధికారులు వారిని సన్మానించారు. ఇక్కడ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ బస్వరాజ్, డివిజనల్ రైల్వే మేనేజర్ బ్రతేశ్కుమార్, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ సంతోశ్కుమార్, బుకింగ్ స్టాఫ్ వాణి, బీజేపీ నాయకులు ఉన్నారు.

తెలంగాణ ప్రాజెక్టులో...

ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టులో రైల్వేకు సంబంధించిన గతి శక్తి మోడల్ కార్గో టర్మినల్ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్గా ప్రారంభించారు. ఎన్టీపీసీలో ఫేజ్-1 కింద 1600 మెగావాట్ల తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించి రైల్వే మార్గం ద్వార సరుకుల రవాణాకు ఆధునాతన సాంకేతిక విధానాలతో చేపడుతున్న గతి శక్తి మల్టీ మోడల్ కార్గో టర్మినల్ను నిర్మించారు. ఎన్టీపీసీ యాజమాన్యం ప్రాజెక్టు ఆవరణలో లైవ్ వీక్షణకు ఏర్పాట్లు చేసింది. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేధార్ రంజన్పాండు, ప్రాజెక్టు జీఎం జీబీ సురేశ్ ఉన్నారు.

కొనసాగుతున్న పుష్కర బ్రహ్మోత్సవాలు

ధర్మారం,మార్చి12: మండల కేంద్రంలోని రామాలయంలో పుష్కర బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీచైర్మన్, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ జితేందర్రావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మంగళవారం ఆలయ మండపంలో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం శ్రీరాముడికి పట్టాభిషేకం చేశారు భక్తులు మొక్కులు సమర్పించారు. ఈ వేడుకలను తిలకించడానికి మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు. బుధవారం ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు.

రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

కమాన్పూర్, మార్చి 12: మండలంలోని గుండారం రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు, డీలర్లకు వ్యవసాయ విస్తరణ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ సుచరిత, పండ్ల పరిశోధనా స్థానం సంగారెడ్డి మాట్లాడారు. వేసవిలో మామిడిలో పిందలు రాలడం, అందుకు గల కారణాలు, నివారణ చర్యలను వివరించారు. మామిడి సాగులో వివిధ రకాల చీడ పీడల గురించి రైతులకు వివరించారు. ప్రస్తుత వాతావరణంలో అధిక ఉష్ణోగ్రత ప్రభావంతో వివిధ పంటల్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, వరి సాగులో వచ్చే రెండు నెలల పాటు తీసుకోవాల్సిన నీటి యాజమాన్య పద్ధతులను జగిత్యాల అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర శ్రీనివాస్ వివరించారు.. రైతుల సందేహాలను తీర్చారు. రైతులకు ఆధునిక పద్ధతులపై అవగాహన కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జిల్లా, మండ వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

పైప్లైన్ లీకేజీలను సరిచేయాలి

సుల్తానాబాద్, మార్చి 12 : పట్టణంలో తాగునీటి సరఫరా చేసే పైప్లైన్ల లీకేజీలను ఎప్పటికప్పుడు సరిచేయాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు సూచించారు. నీరుకుళ్ల రోడ్డు లోని మసీదు వద్ద పైప్లైన్ మరమ్మతు పనులను చైర్పర్సన్ లక్ష్మి, కౌన్సిలర్లు మంగళవారం పరిశీలించారు. ఇక్కడ కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

సీఐ, ఎస్సైలను కలిసిన మున్సిపల్ పాలకవర్గం

సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లుతో పాటు పాలక వర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వైస్ చైర్పర్సన్ బిరుదు సమతకృష్ణ, కౌన్సిలర్లు ఉన్నారు.

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

పెద్దపల్లి, మార్చి12: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి నుంచి కలెక్టర్ ముజామ్మిల్ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ, పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు సీహెచ్ మధుమోహన్, హనుమానాయక్ హాజరయారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించామని, జిల్లాలోని విద్యా సంస్థల్లో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్బులు ప్రారంభించి ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించామని, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో సదస్సులు నిర్వహించామని కలెక్టర్ తెలిపారు.

పరామర్శ

పెద్దపల్లి(ఎలిగేడు), మార్చి12: ఎలిగేడు మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన బుర్ర కొండయ్య గౌడ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్రావు మంగళవారం పరామర్శించారు. మృతి గల కారణాలను తెలుసుకొని బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్సీ వెంట మోహన్ రావు, స్వామి తదితరులు ఉన్నారు.

ఆలయాలను సందర్శించిన టూరిజం టీమ్

మంథని, మార్చి 12: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గంలో పర్యాటక కేంద్రాల అభివృద్ధికి టూరిజం శాఖ అధికారుల బృందం మంగళవారం మంథనిలో పర్యటించింది. గోదావరి తీరం, గౌతమేశ్వర స్వామి, శ్రీ మహాలక్ష్మీ, శ్రీ శీలేశ్వర-సిద్ధేశ్వర ఆలయాలతో పాటు రావుల చెరువును బృందం సభ్యులు పరిశీలించారు. బుధవారం రామగిరిఖిల్లా, కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని పర్యాటక శాఖ అధికారులు సందర్శించనున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో హనుమానాయక్, టూరిజం శాఖ కన్సల్టెంట్ బండ శ్రీనివాస్, జీఎం ప్రాజెక్ట్స్ ఉపేందర్రెడ్డి, కిశోర్ కుమార్, రాంకుమార్, మౌనిక, తహసీల్దార్ రాజయ్య పాల్గొన్నారు.

గర్రెపల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం

సుల్తానాబాద్రూరల్,మార్చి12: గర్రెపల్లిలో అల్ఫోర్స్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రారంభించారు. అల్ఫోర్స్ మహిళా డీగ్రీ కళాశాల కరస్పాండెంట్ వీ రవీందర్రెడ్డి అధ్యక్షతన వహించగా ఎంపీడీవో దివ్యాదర్శన్రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పులి అనూష, కార్యదర్శి ప్రశాంత్, ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారులు ఎన్ రజిత, ఎన్ ఐలయ్య, పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయుడు డీ శంకరయ్య, ఉపాధ్యాయుడు వీ అంజనేయులు, గ్రామస్తులు, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల తొలగింపు

జ్యోతినగర్, మార్చి 12: రామగుండం పట్టణం 22వ డివిజన్ అయోధ్యనగర్లో రోడ్డుకు అడ్డుగా నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభాలను బీఆర్ఎస్ నాయకుడు కౌశికహరి తొలగించారు. ఎన్పీడీసీఎల్ సిబ్బంది సహకారంతో తన సొంత ఖర్చులతో ప్రజా రవాణాకు ఆటంకం లేకుండా స్తంభాలను తొలగించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కాలనీలో ఉన్న మిగతా విద్యుత్ స్తంభాలను తొలగించాలని కౌశికహరి ఎన్పీడీసీఎల్ అధికారులను కోరారు. ఇక్కడ డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత, ఏఈ బేతి దామోదర్, లైన్ ఇన్స్పెక్టర్ మామిడి శంకర్, స్థానికులు కుక్క గంగాప్రసాద్, బోనగిరి కుమార్, రాజేశం, బట్ట ప్రసాద్, సుధీర్, శెట్టి రాజశేఖర్, వెంకట్ ఉన్నారు.

గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలి

ముత్తారం, మార్చి 12: వేసవి సమీపిస్తున్న దృష్ట్యా గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాస్, గ్రిడ్ ఈఈ పూర్ణ చందర్ అధికారులకు సూచించారు. మండల కేంద్రంతో పాటు దరియాపూర్, ఓడేడు, ఖమ్మంపల్లిలో మంగళవారం వారు పర్యటించారు. అంతర్గత పైప్ లైన్ల విషయంలో ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించి నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని ఆదేశించారు. భగీరథ నీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీవో బైరి వేణు మాధవ్, కార్యదర్శులు సంతోష్, శ్యాంప్రసాద్ పాల్గ